## అంతిమయాత్రలకు అందుబాటులోకి వైకుంఠ రథం



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య, ఆగష్టు. 10:మందమర్రి: పట్టణంలో అంతిమయాత్రల సమయంలో ఉపయోగించే వైకుంఠ రథం కొంత కాలంగా అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పత్రికల ద్వారా మున్సిపల్ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో, మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు వెంటనే స్పందించి, వైకుంఠ రథాన్ని తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ నిర్ణయంతో పట్టణ ప్రజలు ఉపశమనం పొందారని, మున్సిపల్ కమిషనర్ తక్షణ స్పందన ప్రశంసనీయమని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. పట్టణ వాసుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల చొరవ హర్షణీయమని ఆయన పేర్కొన్నారు. అంతిమ యాత్రలు మర్యాదపూర్వకంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించినందుకు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ముందడుగు .. ఓవర్ బ్రిడ్జ్ గుంతలు పూడ్చివేత





మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 10: మందమర్రి పట్టణంలోని ఏడు కాలువల వాగు దగ్గర నూతనంగా నిర్మించబడిన ఓవర్ బ్రిడ్జి పైన ఇటీవల వరుసగా కురిసిన వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలు రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు, ముఖ్యంగా సింగరేణి కార్మికులు డ్యూటీ ముగించుకుని మోటార్ సైకిళ్లపై ఇంటికి తిరిగే సమయంలో, ప్రమాదకరంగా మారే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆదివారం ఉదయం స్వచ్ఛందంగా ముందడుగు వేసి, గుంతలను తాత్కాలికంగా పూడ్చివేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్, ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ మాట్లాడుతూ %-% "ఈ బ్రిడ్జి పైన గుంతలు రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరగే అవకాశం ఉంది. ప్రజల భద్రత కోసం మా సొసైటీ సభ్యులందరం కలసి స్వయంగా పూడ్చివేత చేపట్టాం. అయినప్పటికీ ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే. కనుక ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలి" అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నంది పాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండి జావిద్ పాషా, అబిద్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో రోడ్డు ప్రమాదం.. ఆవు యజమాని అరెస్ట్



మంచిర్యాలజిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగష్టు, 10: మంచిర్యాల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఒక్క సారిగా కలకలం రేపింది. వాహన ప్రమాదానికి కారణమైన ఆవు యజమాని అరెస్ట్ అయిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ మజారోద్దీన్ వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా చెందిన చిట్టిబాబు ఆగస్టు 8న తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో మంచిర్యాలకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.
పట్టణ పరిధిలోని ప్రధాన రహదారిపై అకస్మాత్తుగా ఒక ఆవు అడ్డంగా రావడంతో, డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఢీకొట్టాడు. ఢీకొట్టిన వేగానికి వాహనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో కారులో ఉన్న నలుగురు ప్రయాణికులు గంభీరంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు వారిని 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో ఆవు యజమాని కార్తీక్ తన పశువును రహదారిపై నిర్లక్ష్యంగా వదిలేసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుడి సోదరుడు మణిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

## గద్ద రేగడి పద్మావతి కాలనీ ఇంట్లో దొంగల చోరీ

**పద్మావతి కాలనీలో ఇంట్లో చోరీ**

**13 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు**

**బంగారం విలువ 2,86,000/- రూపాయలు**

**-అర్కేపి ఎస్ఐ జి.రాజశేఖర్.**



మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య, ఆగష్టు. 10: రామకృష్ణాపూర్ న్యూస్,ఆగస్టు-9, జర్నలిస్టు తెలుగు దినపత్రిక-టీవీ న్యూస్ : భూపాలపల్లిలో సింగరేణి ఉద్యోగం చేస్తున్న మేకల రాజయ్య అనే వ్యక్తి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గద్దెరాగడిలో గల పద్మావతి కాలనీలో ఒక కొత్త ఇల్లు నిర్మాణం చేస్తున్నాడు. ఆ క్రమంలో చూస్తే.. పట్టణ ఎస్ఐ జి.రాజశేఖర్ తెలిపిన కథనం ప్రకారం.. 8-8-2025 రోజున వరలక్ష్మి వ్రతం ఉన్నందున భూపాలపల్లి నుంచి కుటుంబ



సమేతంగా మేకల రాజయ్య అతని కుటుంబం కొత్త ఇంటికి వచ్చి పూజలు చేసిన తర్వాత రాత్రి సుమారు 11:00 గంటలకు అందరు పడుకొని నిద్ర పోయినట్లు తెలిపారు. ఆ మరుసటి రోజు ఉదయం సుమారుగా 03:00 గంటలకు నిద్రలేచి చూసే సరికి ఆ ఇంటిలోని వస్తువులు దాదాపుగా చిందరవందరగా పడవేసి ఉన్నాయని వెల్లడించారు.కాగా నిద్రపోయే ముందు ఇంట్లోని వాళ్ల యొక్క బ్యాగులో పెట్టినటువంటి-13 తులాల బంగారు ఆభరణాలు కనపడలేదని వాటి విలువ 2,86,000/- వరకు ఉంటుందని ఆ బాధి తుడు పిటీషన్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు ఎస్ఐ వివరించారు.ముఖ్యంగా దొంగతనం విషయం తెలిసిన వెంటనే పోలీసు పైఅధికారుల ఉత్తర్వుల ప్రకారం ఆ దొంగలను పట్టుకునేందుకు అక్కడి సమీపంలో గల సిసి-కెమెరాలను పరిశీలించినట్లు ప్రకటించారు. ఆ నేపథ్యంలోనే పోలీసు సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటుచేసిపోలీసు తనిఖీలు డాగ్ స్క్వాడ్స్ జాగిలాలతో కూడా ముమ్మరం చేసినట్లు స్పష్టం చేశారు. దాంతో త్వరలోనే ఆ దొంగలను పట్టుకొని తీరుతామని ఎస్ఐ తెలిపారు. ఆ విచారణలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సిఐ కే.శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై ఉద్యమకారుల ఏకమై అడుగులు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగస్టు 10: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులు తమ హక్కుల సాధన కోసం మరోసారి ఐక్యంగా కదలబోతున్నారు. రేపు సోమవారం (ఆగస్టు 11) ఉదయం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో పాదయాత్ర నిర్వహిం చనున్నారు. ఈ పాదయాత్ర వరంగల్ పట్టణంలోని చారిత్రక వేయి స్తంభాల గుడి నుండి ప్రారంభమై ఏకశిలా పార్క్‌లో జయశంకర్ సార్ విగ్రహం వద్ద ముగియనుంది.
ఉద్యమకారులు తమ డిమాండ్లలో భాగంగా స్వాతంత్ర సమరయోధుల తరహాలో మలిదశ ఉద్యమకారులకు
పెన్షన్ మంజూరు
గుర్తింపు కార్డుల జారీ
నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత
అన్ని సంక్షేమ పథకాల వర్తింపు
ప్రత్యేక రిజర్వేషన్ల ప్రకటనా లాంటివి సాధించాలనే సంకల్పంతో ఈ పాదయాత్ర చేపడుతున్నారు.
గత ఏడు సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈ డిమాండ్ల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. మలిదశ ఉద్యమకారుల ఐక్యతే తమ బలం, ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గ



మని వారు పిలుపునిచ్చారు. మందమర్రి, మంచిర్యాల జిల్లా కన్వీనర్ కోలు గురి విజయ్‌కుమార్ మాట్లాడుతూ "మన హక్కుల కోసం జరిగే ఈ పాదయాత్రలో ప్రతి మలిదశ ఉద్యమకారుడు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలి" అని కోరారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై పోరాటాలకు సిద్ధం కండి




**కార్మిక వర్గానికి ఐఎఫ్టియు పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి ప్రభాత సూర్య): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకై పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ సమావేశం ఆదివారం ఐఎఫ్టియు కార్యాల యం లో జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలే దన్నారు. అంతేకాకుండా అసెంబ్లీలో సింగరేణిలో కాం ట్రాక్ట్ కార్మికులు లేరని ప్రకటన చేయడం జరిగిందని తెలి పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా హ క్కులు, సౌకర్యాలు కల్పించలేదని అనివార్యంగా పోరా టాలు చేయాల్సిన అవసరం వస్తుందన్నారు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఈ కార్మిక వర్గాన్ని మోసం చేస్తుందని తెలిపారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అనేక సంవత్సరాలు నుండి వేతనాలు పెంచడం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని 2012లో జేబిసిసిఐలో జరిగిన ఒప్పందం ప్రకారం సింగరేణిలోని అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు హెచ్ పిసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వేతనాల పెంపుదల కోసం భవిష్యత్తులో సంఘం చేపట్టే ఆందోళనలో కార్మిక వర్గం పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే లాభాల వాటాను కూడా కాంట్రాక్టు కార్మికులకు పెద్ద మొత్తంలో కేటాయించాలని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా క్వార్టర్ సౌకర్యం కల్పిం చాలని అన్నారు. డ్యూటీ మీద దెబ్బలు తగిలిన కాం ట్రాక్ట్ కార్మికులకు మాస్టర్లు కట్టివ్వాలని అన్నారు. ఈ సౌకర్యాల కోసం భవిష్యత్తులో సింగరేణి కాలరీస్ కాం ట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు - ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గోని నాగేశ్వరరావు, రాజేశం, బి.అశోక్, ఎం.మల్లికా ర్జునరావు, రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎస్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి వైద్యుల శుభాకాంక్షలు



మందమర్రి,నేటి ప్రభాత సూర్య, ఆగస్టు 10: మందమర్రి బస్టాండ్ వద్ద గల వంశీకృష్ణ మెడికల్ స్టోర్ యజమాని శ్రీనివాస్ కోమరుడు వంశీకృష్ణ నిశ్చితార్థ వేడుక జమ్మికుంటలోని శ్రీ సాయి అంజన ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. వంశీకృష్ణ శీనన్న పిలుపు మేరకు యాపల్ బస్టాండ్ ప్రాంతం నుండి పలు గ్రామీణ వైద్యులు, స్నేహితులు, బంధువులు ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంలో తెలంగాణ పారా కమ్యూనిటీ పారా మెడికల్ సమైక్య ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమనాదుల సదానందం ప్రత్యేకంగా హాజరై కుటుంబ సభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను కుటుంబ సభ్యులు ఆత్మీయంగా ఆతిథ్యం ఇచ్చారు.ఈకార్యక్రమంలో రెవెల్లి వెంకటేష్. నారా లింగయ్య. ముజం నరుసయ్య. చిదూరల చెక్రపాణి. మెరుగు మల్లేశం. మెరుగు సత్యనారాయణ.రామంచి తిరుపతి. జోర్రిగల రవి. పాల్గొన్నారు.

## మత్తడి దూకుతున్న చెరువులు



కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పారువెల్ల పెద్ద చెరువు, గుండ్లపల్లి లోని దేవుని చెరువు లు ఆదివారం ఉదయం మత్తడి దూకుతున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షాలు ముఖం చాటేయగా పత్తి మొక్కజొన్న రైతులు పంటలు ఎండిపోతున్నాయి బెంబేలెత్తగా రెండు రోజులుగా వర్షాలు విరివిగా కురుస్తుండడంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. చెరువులు మత్తడి దూకడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్తున్నారు. మరో నాలుగు రోజులు వర్షాలు ఇదే మాదిరి కురిస్తే మండలంలోని అన్ని గ్రామాల చెరువులు మత్తడి దూకనున్నాయి.

## బెల్లంపల్లిలో నిరుపేదలకు అన్నదానం



మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య, ఆగష్టు, 10:బెల్లంపల్లి: పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మ ఒడి ఎన్జీవో ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజనం అందించే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో ఆపన్న హస్తం అవసరమైన వర్గాలను దృష్టిలో ఉంచుకొని, దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యాచకులు, బాటసారులు, చిరు వ్యాపారులు తదితర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రుచికరమైన భోజనం వడ్డించారు. అమ్మ ఒడి ఎన్జీవో సభ్యులు తెలిపారు.సమాజంలో ఆకలితో ఉన్న వారిని గుర్తించి వారికి తిండి అందించడం మనందరి బాధ్యత అని. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, స్థానిక యువకులు సైతం స్వచ్ఛందంగా పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో కొనసాగించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## ఆపదలో అండగా నిలిచిన తోటి స్నేహితులు

**మృతుని కుమార్తె పేరు పైన రూ. 50 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన స్నేహితులు**



యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 10):. యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి (33) కొన్ని రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. తనతో పాటుగా 2008&09 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అంత ఏకమై సద్గుణ చారికి తన కుమార్తె పేరు పైన రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం డాక్యుమెంట్ ను ఆదివారం సద్గుణ చారి భార్యకు అందజేశారు. మృతునికి ఓ కూతురు,కుమారుడు ఉన్నారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని వారు నిరూపించారు.

## ఘనంగా కాటమయ్య బోనాలు

-కాటమయ్య, గౌడ కులస్తుల కుల దైవం

-భక్తి శ్రద్ధలతో పూజలు

-స్వామివారికి నైవిద్యం సమర్పించుట

సిపిఎం మండల కమిటీ సభ్యులు పిరా టి వెంకటయ్య



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 10):

మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో కాటమయ్య బోనాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అనంతరం.. భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, హారతి, అర్చనలు సాయంత్రం గ్రామంలో తమ వీధులలో మహిళలు బోనాలను డప్పు సప్పులతో ఊరేగించారు. ఆలయంలో స్వామివారికి నైవిద్యాన్ని సమర్పించారు. గౌడ కులస్తులు కాటమయ్యను తమ కోరికలను తీర్చాలని మ్రొక్కుకున్నారు. పోతురాజు వేషాలతో, యువకులు డాన్సులు నృత్యాలతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి అంజయ్య, మాజీ వార్డు సభ్యులు దేశిడి యాదయ్య, సిద్ధ గొని జైపాల్ గౌడ్, ముద్దం కృష్ణయ్య, సిద్ధగోని దేవయ్య, మెకం జంగయ్య, సిద్ధగోని బుగ్గ రాములు, గడియారం నరసింహ, సిద్ధ గొని సుదర్శన్( పోలీస్ బాడీగార్డ్స్) తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ పై చర్యలు ఏవి ?

నిర్లక్ష్యకు నీడలో అధికారులు

నాకు నేనే సాటి అన్నట్టుగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్

పత్రికల్లో వచ్చిన కథనాలపై అధికారుల స్పందన కరువు



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 10):.

యాచారం మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అసంపూర్తిగా పునర్నిర్మాణ పనులు చేశాడని కాంట్రాక్టర్ పై వివిధ పత్రికల్లో కథనాలు వచ్చిన సంగతి పాఠకులకు విధితమే. ఇప్పటికీ రెండు, మూడు రోజులు అయినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన పనులపై ఏ అధికారి కూడా సందర్శించి పరిశీలన చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా పునర్నిర్మాణ పనులు జరిగాయని, దీంతో కాంట్రాక్టర్ చేతులు దులుపుకొన్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పునర్నిర్మాణ పనులకు రూ.50లక్షల నిధుల్లో 30 శాతం ఖర్చు చేయలేదని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. వివరణ కోరితే కాంట్రాక్టర్ మాట దాటవేస్తున్నాడని వారు చెప్పారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో ఒక పెయింట్ వర్కు సగభాగమే జరిగిందని అన్నారు. అసంపూర్తిగా కిటికీలు, డ్రైనేజీ, బాత్రూములు, సంపు నిర్మాణ పనులు అలానే ఉన్నాయని వారు స్పష్టం చేశారు. పునర్నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్ పై పై అధికారులకు తాము ఫిర్యాదు కూడా చేశామని వారి పేర్కొన్నారు. కానీ ఆసుపత్రి పునర్నిర్మాణ పనులపై అసంపూర్తిగా పనులు జరిగాయని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందన కరువైందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## జెఎల్ఎస్ నగర్‌లో బోనాల పండుగ



నేటి ప్రభాత సూర్య

మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ లోని జెఎల్ఎస్ నగర్ లో బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించారు. మహిళా కార్యకర్తలు రక్షాబంధన్ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు కి రాఖీ కట్టారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, జీడి సంపత్, వినోద్ యాదవ్, సత్యమూర్తి, మీడియా కన్వీనర్ నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ పరమేష్, సత్యనారాయణ, సీనియర్ నాయకులు, విద్యార్థి నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి

లి రిజర్వేషన్ల అమలుపై బిజెపిది ద్వంద వైఖరి

లి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం

రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఎం ధర్నా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి ప్రభాత సూర్య):

తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఆమోదం తెలపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అమలుపై బీజేపీ రెండు నాలుకల ధోరణి విడనాడాలని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చిల్డ్రన్స్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ కి పంపితే గవర్నర్ పట్టించుకోకుండా రాష్ట్రపతికి పంపించారని రాష్ట్రపతి కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. పార్లమెంట్లో తెలంగాణ నుండి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసినప్పుడు బిజెపి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపి పార్లమెంటుకు వచ్చేసరికి తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. ముస్లింలు ఉండటం వలన బీసీ రిజర్వేషన్ బిల్లు సాధ్యం కాదని ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగిస్తేనే బీసీ రిజర్వేషన్ అమలు అవుతుందని చెప్పడం అంటే మైనార్టీల పట్ల బీజేపీ ప్రభుత్వం ఎంత వ్యతిరేకతతో ఉందో అర్థమవుతుందని అన్నారు. భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు కులాల ఆధారంగా ఆర్థిక స్థితిగతులు ఆధారంగా రిజర్వేషన్లు పొందుపరిచారు తప్ప మతం ఆధారంగా రిజర్వేషన్లు లేవని ఈ మాత్రం జ్ఞానం బిజెపి నాయకత్వానికి లేదా అని ప్రశ్నించారు. అందుకని కేంద్ర బీజేపీ ప్రభుత్వం దోబూచులాటలు మాని న్యాయంగా బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో గెలిచిన బిజెపి ఎమ్మెల్యేలకు ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయాలని లేని పక్షంలో తెలంగాణ సమాజం వారిని క్షమించదని అన్నారు. ముస్లింలలో దూదేకులు పకీర్లు రాళ్లు కొట్టుకునే పేదలు అత్తరు సాయిబులు బీసీ జనాభా కిందకు వస్తారని వీరు రిజర్వేషన్లకు అర్హులు కాదా అని ప్రశ్నించారు. అందుకని ప్రతి సమస్యను మతకోణంలో చూసే బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లు కూడా వారి వంకర మతబుద్ధితోనే చూస్తున్నారని అందుకే బీసీ రిజర్వేషన్ల అమలుపై డొంకతిరుగుడు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు అన్ని రాజకీయ పార్టీలు సంస్థలు వ్యక్తులను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి సిద్ధమవుతామని ఆయన తెలియజేశారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజె.రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద చేసిన ధర్నాను అభినందిస్తున్నామని అదే సమయంలో బీసీ రిజర్వేషన్ సమస్య అనేది కాంగ్రెస్ బిజెపి మధ్య సమస్య కాకూడదని అందుకు కాంగ్రెస్ చిత్తశుద్ధితో వ్యవహరించి అఖిలపక్షాలని కలుపుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు హితవు పలికారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల మద్దతు కూడగడితే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి అవకాశం ఉండేదని కానీ కాంగ్రెస్ ఆ దిశగా ఆలోచించలేదని వారు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో అందరినీ కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కాంగ్రెస్ పై ఉందని వారు గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న బిజెపి ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లుపై తమ వైఖరిని ప్రకటించాలని వారు అసెంబ్లీలో ఆమోదం తెలపడం చిత్తశుద్ధితో అయి ఉంటే వారి కేంద్ర ప్రభుత్వంపై ఈ రాష్ట్రం నుండి గెలిచిన బిజెపి ఎంపీలు ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలాగా చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయను పక్షంలో తెలంగాణ ప్రజలు స్థానిక బిజెపి ఎంపీలకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముస్లింల సాకుతో బీసీల రిజర్వేషన్ కు ఎసరు పెడుతున్న బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రిజర్వేషన్లు ఏ పద్ధతుల్లో అమలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయని అవి వారి కులము ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉన్నాయని తెలంగాణకి వచ్చేసరికి ముస్లిం జనాభా సాకుగా చూపించి రిజర్వేషన్లు ఎగ్గొడుతున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు నాయకులు తులసీరామ్ హరికృష్ణ లింగయ్య లక్ష్మీ సత్య జలాల్ వై వెంకటేశ్వరరావు క్రాంతి మాధవి రాములు రఘు ముత్తేస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ఎత్తుకెళ్లిన దొంగను 24 గంటల్లోనే పట్టుకున్న పోలీసులు


- సీసీ ఫుటేజ్ ద్వారానే ఆ సురేష్ దొంగను పట్టుకున్నారు.
- దొంగను పట్టుకున్న పోలీసులకు క్యాష్ రివార్డు- అభినందనలు
-ఇంటి ముందర అందరూ తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టుకోవాలి
- బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్
- ఆర్కేపి పోలీస్ స్టేషన్లో ప్రింట్ మీడియా సమావేశం



మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య రామకృష్ణాపూర్ న్యూస్, ఆగస్టు-10, :

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరగడి ప్రాంతంలో జరిగిన దొంగతనం కేసులో 24 గంటల్లోనే సురేష్ అనే దొంగను పట్టుకొని అరెస్టు చేసినట్లు బంగారం సొత్తును కూడా స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. ఆ క్రమంలో చూస్తే.. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రింట్, మీడియా సమావేశంలో దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఆయన తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన ఆ దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే పట్టణ పోలీసులు చేదించినట్లు తెలిపారు. ఆ నిందితుడిని చాక చక్యంగా పట్టుకుని, దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీ నం చేసుకున్నట్లు ఎసిపి తెలిపారు. కాగా తేది 8-8-2025న రామకృష్ణాపూర్లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య యొక్క నూతన గృహంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో ఇంట్లో వాళ్ళందరూ కూడా నిద్రకు ఉపక్రమించారు. ఆ మరుసటి రోజు ఉదయం(09-08-2025)03:00 గంటలకు లేచి చూసేసరికి వాళ్ల ఇంట్లోని బ్యాగులో దాచి ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఆ నేపథ్యంలోనే వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఆ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్: ఝా(డీఐజీ) ఆదేశాలు మేరకు మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఉత్తర్వుల ప్రకారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆ తరుణంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్,లలిత పోలీసు సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆ దర్యాప్తులో భాగంగా దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.తేది 10-08-2025న అమ్మగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారనీ వివరించారు. దాంతో పోలీసులను చూసిన ఆ నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నాయనీ అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీలు చేయగా దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమైనట్లు వెల్లడించారు. ఆ విచారణలో నిందితుడు తేది 09-08-2025న పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడనీ దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఆ నేరస్తుడి వివరాలు పేరు జాడి సురేష్ నివాసం: రాజీవ్ నగర్ మంచిర్యాలలో ఉంటాడు. ఆ నిందితుడిపై గతంలో (5) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు.పోలీసులు నిందితుడి వద్ద నుంచి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని,అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు తప్పనిసరిగా పెట్టుకోవాలి.
-బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్:



దొంగతనం కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించిందనీ తెలిపారు. ఆ నేరాల నియంత్రణలో నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయనీ గుర్తు చేశారు. ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలనీ అది భద్రతకే కాక,సమాజ భద్రతకు కూడా దోహదపడుతుందనీ వెల్లడించారు.ఆ సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయనీ నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయనీ ప్రజలందరూ పోలీసులకు సహకరించి, తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఆ కేసును 24 గంటల్లో ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత,హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్, సత్తయ్య, సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు, వెంకటేష్, రాకేష్, మహేష్, సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్ శ్రీనివాస్లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్యాష్ రివార్డులను వాళ్లకు అందజేశారు.

## ఎమ్మెల్యేకు సమస్యలు వివరించిన అనంత నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



నేటి ప్రభాత సూర్య

మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన అనంత నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అనంత నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యతో పాటు, వినాయక్ నగర్ ఇండియన్ బజార్ (చైనా బజార్) సమీపంలోని డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గుప్తా భారాస నాయకులు సంపత్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ కాలనీ వాసులు ప్రెసిడెంట్ మహేష్, ప్రమోద గౌడ్, సుకేష్, నరేష్, నర్సింగ్ రావు, వినయ్, లక్ష్మణ్, దేవేందర్, యాదగిరి, జయ ప్రకాష్, రవి కుమార్, ఆకాష్ గౌడ్, ఇస్మాయిల్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలు దర్శించుకున్న ఎమ్మెల్యే



నేటి ప్రభాత సూర్య

బోనాల పండుగ సందర్భంగా మల్కాజ్ గిరి నియోజకవర్గం నేరెడ్ మెట్ డివిజన్ లోని యాప్రాల్ లోని పలు ఆలయలలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మవార్ల బోనాల జాతరలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోనీ అన్నదానం చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, కరంచంద్,"రేవంత్ రెడ్డి,ప్రవీణ్, వెంకటేష్, రాజు, అరుణ్, శోభ , ఆర్తి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, ఆలయ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.